క్లుప్తంగా

ఉత్తమ పోలీసులకు సన్మానం



యాదయ్య, నిరంజన్‌ను సత్కరిస్తున్న నేతలు

ఆమనగల్లు: ఆమనగల్లు పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న ఏఎస్‌ఐలు యాదయ్య, నిరంజన్ పోలీసు శాఖ నుంచి ఉత్తమ సేవాపతకాలు అందుకోవడంతో గురువారం వారిని ఆమనగల్లులో పీఎస్‌లో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సత్కరించారు. జెడ్పీటీసీ అనురాధ, ఎంపీపీ అనిత, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నారాయణ, ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రాధమ్మ వారిని అభినందించారు. సీఐ ఉపేందర్, ఎస్‌ఐ సుందరయ్య పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

వైస్ ఎంపీపీ ఆనంద్



మొక్క నాటుతున్న ఆనంద్ తదితరులు

కడ్తాల్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని వైస్ ఎంపీపీ ఆనంద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని కొండ్రిగానిబోడ్‌తండా, పెద్దావేములోనిబావి తండాలో పర్యటించి మహిళలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మన్, వెంకటేశ్, జగత్‌రెడ్డి, భూపాల్, నరేశ్, వినయ్, గణేశ్, సైదులు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ప్రహరీ పనులు ప్రారంభం



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ కమ్లీమోత్యానాయక్

కడ్తాల్: అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని నార్లకుంటతండా పంచాయతీలో రూ.4 లక్షల మండల పరిషత్ నిధులతో చేపట్టిన ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణానికి గురువారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వారు భూమిపూజ చేశారు. అభివృద్ధికి ప్రజలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజ, ఎంపీటీసీ లచ్చిరామ్ నాయక్, ఉపసర్పంచ్ రాములు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

సరస్వతీదేవి విగ్రహావిష్కరణ



సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

తలకొండపల్లి: లక్ష్యసాధన కోసం విద్యార్థులు కష్టపడి చదవాలని సర్పంచ్ బక్కి కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చంద్రధన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్పంచ్ ఆధ్వర్యంలో సరస్వతీదేవి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచ్ కుమార్, ఎంఈఓ సర్దార్ నాయక్, ఉపాధ్యాయులతో కలసి సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం సర్దార్ నాయక్, ఉప సర్పంచ్ సుధాకర్, ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, వార్డుసభ్యులు రాణి, రేణుక, యాదయ్య, వెంకటేశ్, కృష్ణవేణి, ప్రసాద్, చిత్తరంజన్, రాములు రమేష్, అయ్యప్ప, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

యువజన సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట్ పురపాలక సంఘం పరిధిలోని 6వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పసుల రాజేందర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నేతాజీ యువజన సంఘం భవన నిర్మాణ పనులకు గురువారం చైర్‌పర్సన్ స్వప్న, వైస్ చైర్‌పర్సన్ సంపూర్ణ పలువురు కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, డీఈఈ అశోక్‌కుమార్, కౌన్సిలర్లు మురళీధర్ రెడ్డి, కృష్ణారెడ్డి, జయశ్రీ రాజు, రోహిణి, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.



యాచారం: బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ సుకన్య



రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

గణతంత్ర వేడుకలను గురువారం ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, గ్రామాల్లో మువ్వన్నెల జెండాను స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, అధికారులు ఎగురవేశారు. క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో విద్యార్థులు ఎంతగానో ఆకట్టుకున్నారు. – సాక్షి, నెట్‌వర్క్



మాడ్గుల: జెండావందనం చేస్తున్న ఎంపీపీ పద్మారెడ్డి, అధికారులు



కడ్తాల్: జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



ఆమనగల్లు మార్కెట్ కమిటీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి



ఇబ్రహీంపట్నం రూరల్: వివిధ వేషధారణలో ఉన్న చిన్నారులతో ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి



తుర్కయంజాల్: జెండా ఎగురవేస్తున్న సత్తయ్య, సభ్యులు



తలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..

క్రీడా స్టేడియాలు నిర్మించాలి



విజేతలకు చెక్కు, షీల్డ్ అందజేస్తున్న అతిథులు

పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్

కడ్తాల్: మండల కేంద్రాల్లో క్రీడా స్టేడియాలు నిర్మించాలని పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిధిలోని మైసిగండిలో ఈనెల 18న ప్రారంభమైన క్రికెట్ పోటీలు గురువారం ముగిశాయి. ఈ మేరకు నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై.. విజేతగా నిలచిన జోష్ డ్రాగన్ జట్టుకు రూ.30 వేలు, షీల్డ్ అందజేశారు. రన్నరప్‌గా నిలచిన సర్దార్ స్ట్రైకర్ జట్టుకు వార్డుసభ్యులు జవహర్‌లాల్ రూ.20 వేలు, షీల్డ్ అందజేశారు.అదే విధంగా గ్రౌండ్ మెనేజ్‌మెంట్ కోసం గ్రామ సర్పంచ్ తులసీరాం రూ.25వేలు అందజేశారు. స్థానిక నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

తెలంగాణలో అధికారంలోకి వస్తాం

నక్కర్తమేడిపల్లిలో కాంగ్రెస్ నేతల పాదయాత్ర

యాచారం: మండల పరిధిలోని నక్కర్తమేడిపల్లి గ్రామంలో గురువారం కాంగ్రెస్ శ్రేణులు హాత్‌సే హాత్ అభియాన్ పాదయాత్ర నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పిలుపు మేరకు గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, సంపత్‌కుమార్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నేతలు

అన్ని దానాల్లో రక్తదానం గొప్పది

వీఆర్‌వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి

మంచాల: అన్నిదానాల కంటే రక్తదానం చాలా గొప్పదని వీ ఆర్ వన్ ఫౌండేషన్ చైర్మన్ కుకుడాల వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మంచాల మండల పరిధిలోని చాంద్‌ఖాన్‌గూడ గ్రామంలో వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత రక్తదాన శిబిరంతో పాటు కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వీఆర్‌వన్ ఫౌండేషన్ పేదల కోసం నిరంతరం పని చేస్తుందన్నారు. అందులో భాగంగా చాంద్‌ఖాన్ గూడలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. కాగా శిబిరంలో 65మంది రక్తదానం చేశారు. కంటి వైద్యశిబిరంలో 60మందికి వైద్య పరీక్షలు చేయగా 10 మందికి కంటి ఆపరేషన్లకు రిఫర్ చేశారు. మిగతావారికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. అదే విధంగా ఆర్టీసీవారి సహకారంతో 100మంది దివ్యాంగులకు ఉచిత బస్‌పాసులు అందించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వన్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, సర్పంచ్ హరిప్రసాద్, ఉప సర్పంచ్ రాధిక, ఎంపీటీసీ సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్గనైజర్లు బాలరాజ్, ఆర్టీసీ అధికారులు ఆంజనేయులు, శంకర్, శివరాజ్, డాక్టర్ రెడ్డి, సంఘం బ్లడ్ బ్యాంకు వైద్యులు గిరియాదవ్, విజయ్‌కుమార్, కృష్ణావేణి, పార్వతి పాల్గొన్నారు.

రైతుబంధుతో కష్టాలు దూరం

బీఆర్‌ఎస్ యువనేత ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

యాచారం: రైతుల కష్టాలు తీర్చడం కోసమే కేసీఆర్ సర్కార్ ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు అమలుచేస్తుందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రగతి నివేదన పాదయాత్రలో భాగంగా ఐదో రోజు గురువారం తమ్మలోనిగూడెం, మాల్ గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. యువతకు క్రికెట్ కిట్లు అందజేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రమేష్‌గౌడ్, భాషా, సర్పంచ్ సంతోష, నాయకులు మల్లేష్, రవీందర్, బాలకృష్ణ, దేవందర్‌రెడ్డి పాల్గొన్నారు.



గొర్రెలకాపరులతో ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం



ఆమనగల్లు: అక్షరాభ్యాసం చేయిస్తున్న సీఐ

కడ్తాల్: మండల పరిధిలోని అన్మాస్‌పల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయంలో సరస్వతీదేవి పుట్టిన రోజును పురస్కరించుకుని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో గురువారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతీ దేవి విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు జరిపారు. జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త పాల్గొని విద్యార్థుల చేత అక్షరాభ్యాసం చేయించారు.బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్య, సభ్యులు రజనీకాంత్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్..

ఆమనగల్లు: మంచి చదువులు చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆమనగల్లు సీఐ ఉపేందర్ అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో గురువారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు సీఐ ఉపేందర్, పాఠశాల కమిటీ అధ్యక్షుడు పాపిశెట్టి రాము అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల కమిటీ సభ్యులు సత్యనారాయణ, చంద్రప్రకాశ్‌రెడ్డి, అల్లాజీ, నారాయణగౌడ్, అంజయ్య, దొంతు విశ్వనాథం, తిరుపతయ్య పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

కడ్తాల్: క్రీడలతో శారీరక వ్యాయామంతో పాటు స్నేహభావం పెంపొందుతుందని వైస్ ఎంపీపీ ఆనంద్ అన్నారు. మండల పరిధిలోని కొండ్రిగానా బోడ్ తండా పంచాయతీలో కేపీఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ప్రతిరోజు క్రీడల కోసం సమయం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనునాయక్, నాయకులు జగత్‌రెడ్డి, వినయ్, వెంకటేశ్, గణేశ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

కడ్తాల్ మీదుగా జేపీ దర్గాకు బస్సు



బస్సును ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ సిబ్బంది

కడ్తాల్: భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి కడ్తాల్ మీదుగా జహంగీర్‌పీర్ దర్గాకు మహేశ్వరం ఆర్టీసీ డిపో అధికారులు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశారు. గురువారం మండల పరిధిలోని మక్తమాధారం గ్రామంలో బస్సుకు పూజలు చేసి ప్రారంభించారు. జహంగీర్‌పీర్ దర్గాకు బస్సు ప్రారంభించడం పట్ల, కడ్తాల్, మక్తమాధారం, రావిచేడ్, న్యామతాపూర్ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. జేపీ దర్గాకు ప్రతిరోజు రెండు ట్రిప్పులు బస్సు రాకపోకలు సాగిస్తుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, సర్పంచ్ సులోచన, ఎంపీటీసీ మంజుల, నాయకులు సాయిలు, చంద్రమౌళి, కృష్ణ, నర్సింహగౌడ్, ఆర్టీసీ సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

బహుమతుల ప్రదానోత్సవంలో వక్తలు

ఆమనగల్లు: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు.ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వివిధ క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గురువారం ఆయన బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ అనసూయ, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

చుక్కాపూర్ పాఠశాలలో..

తలకొండపల్లి: మండల పరిధిలోని చుక్కాపూర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, రింగ్‌బాల్ తదితర క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు గురువారం ఉపసర్పంచ్ జక్కు శ్రీనివాస్‌రెడ్డి వ్యక్తిగతంగా రూ.10,000 విలువైన బహుమతులు అందజేశారు. సర్పంచ్ కిష్టమ్మ, హెచ్ఎం రామనాథం, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆమనగల్లు: బహుమతులు అందజేస్తున్న రాఘవేందర్‌రెడ్డి

జెడ్పీహెచ్‌ఎస్‌లో..

మండల పరిధిలోని రాంపూర్, ఖానాపూర్ గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖోఖో, వాలీబాల్ తదితర క్రీడాపోటీలు నిర్వహించారు. గురువారం గెలుపొందిన విజేతలకు ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు వరప్రసాద్‌రెడ్డి బహుమతులు పంపిణీ చేశారు. సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ మోహన్‌రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు రాఘవేందర్, శ్రీరాములు, భరత్, కిరణ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాసామగ్రి బహూకరణ

ఆమనగల్లు: పోలెపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు ఎంపీటీసీ సభ్యులు కుమార్ క్రికెట్ కిట్, బ్యాడ్మింటన్ సామగ్రి, వాలీబాల్, క్యారంబోర్డ్, చెస్ బోర్డ్, షార్ట్‌పుట్ తదితర సామగ్రిని గురువారం అందజేశారు. సర్పంచ్ బాల్‌రాం, ఉపసర్పంచ్ అంజన్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



అవగాహన కార్యాక్రమంలో పాల్గొన్న ఎస్‌ఐ మల్లేశ్

యాచారం: సైబర్ నేరాలపై హైదరాబాద్ రోడ్ థ్రిల్ వారు గురువారం నగరంలోని ఉప్పల్ నుంచి సాగర్‌రోడ్డుపై మాల్ కేంద్రం వరకు బైక్ రైడ్ నిర్వహించారు. మాల్‌లో ఉన్న సెయింట్ స్టీఫెన్ పాఠశాలలోని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఇబ్రహీంపట్నం, ఆగాపల్లి, గునుగల్, యాచారం, తక్కళ్లపల్లి, తమ్మలోనిగూడ, మాల్ గ్రామాల్లో బైక్ రైడ్ నిర్వహించి సైబర్ నేరాలపై ప్రజలకు, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సైబర్‌క్రైమ్ ఎస్‌ఐ గడ్డం మల్లేశ్, పాఠశాల ప్రిన్సిపాల్ సైల్వియారెడ్డి, రోడ్ థ్రిల్ సభ్యులు జానేష్, మనీష్, ప్రవీణ్, పట్కర్, గోవర్ధన్ పాల్గొన్నారు.

ఆలయ కమిటీ చైర్మన్‌గా కృష్ణ



ఇబ్రహీంపట్నం రూరల్: పోచారం లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్‌గా గొరిగే కృష్ణ నియమితులయ్యారు. ఈమేరకు గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్‌గా తెలంగాణ ఉద్యమకారుడు, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణ, డైరెక్టర్లుగాజంగయ్య, ఇబ్రహీం, రవీందర్‌రెడ్డి, అనితను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గొరిగే కృష్ణ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో పదవి అప్పగించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఎంపీపీ కృపేశ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామానికి, దేవాలయానికి మంచిపేరు తీసుకొస్తానన్నారు. పురాతన దేవాలయం లక్ష్మీనరసింహస్వామి గుడి పునఃనిర్మాణానికి కృషి చేస్తానన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

కడ్తాల్: స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని కర్కల్‌పహాడ్ ప్రాథమికోన్నత పాఠశాలలో క్రిస్టాలైన్ సిలికా సాండర్స్ నిర్వాహకులు మల్లయ్య, మల్లికార్జున బిల్డింగ్ మెటీరియల్ నిర్వాహకులు పట్నం మహేశ్.. పాఠశాల, అంగన్‌వాడీ విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మినరల్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను గురువారం వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి, ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, నాయకులు వెంకోబా, మోత్యానాయక్, యాదయ్య, రమేశ్, ఉపాధ్యాయులు ఉన్నారు.



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ కమ్లీ

గాంధీ మార్గం అనుసరణీయం



గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

తలకొండపల్లి: గాంధీ మార్గం అనుసరణీయమని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని గురువారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటేశ్, ఎంపీపీ నిర్మల, సర్పంచ్ సంగీత, శ్రీనివాసు యాదవ్, జెడ్పీ కోఆప్షన్ ముజీబుర్ రహ్మాన్, మాజీ ఎంపీపీ శ్రీనివాసుయాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రవికుమార్, తహసీల్దార్ కృష్ణ, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు, గవర్నర్ రామకృష్ణ, వాసవీ సంఘం అధ్యక్షుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గామాత విగ్రహప్రతిష్ఠాపన..

కడ్తాల్: మండల పరిధిలోని చరికొండలో గురువారం కనకదుర్గామాత విగ్రహప్రతిష్ఠాపన, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త పాల్గొని, ప్రత్యేక పూజలు జరిపారు. ఎంపీపీ ఆలయ అభివృద్ధికి రూ.51,116 విరాళం అందజేశారు. సర్పంచ్ భారతమ్మ, ఎంపీటీసీ రాములుగౌడ్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

మంచాల: పదవ తరగతి విద్యార్థులు సమయం వృథా చేయకుండా ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని మంచాల జెడ్పీటీసీ సభ్యురాలు మర్రి నిత్యారెడ్డి అన్నారు. గురువారం మంచాల మండల పరిధిలోని రంగాపూర్, ఆంబోత్ తండా ఉన్నత పాఠశాలల్లోని పదవ తరగతి విద్యార్థులకు మర్రి నిరంజన్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఉచితంగా స్టడీ మెటీరియల్, పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. సర్పంచ్ మమత, ఎంపీటీసీ సభ్యులు అనిత, జయానందం, మధుసూదన్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు వాజీద్, ఎంఎస్‌ఆర్ యువసేన అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చరణ్ పాల్గొన్నారు.